తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
18 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# కోరగుట్ట అడవుల్లో అసువులు బాసిన 'సుధాకర్'





- ముగిసిన 25 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం..
- అంచెలంచెలుగా ఎదిగి నేలకొరిగిన శంకరన్న..
- ఇదే ఎన్ కౌంటర్లో భార్య రజిత కూడా మృతి..
- కన్నీటి సంద్రమైన చల్లగరిగ..
- అధికారికంగా వెల్లడించని పోలీసు అధికారులు..
- ఆందోళనలో కుటుంబ సభ్యులు..
- చివరికి మృతదేహాల కోసం తరలివెళ్లిన కుటుంబసభ్యులు, బంధువులు..





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** కోరగుట్ట అడవుల్లో జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో "సుధాకర్"అసువులు బాసాడు.. సిరిపెల్లి సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ శంకరన్న 25 ఏళ్ల ఉద్యమ ప్రస్థానం ముగిసింది.. 15 ఏళ్ల వయసులోనే అప్పటి పీపుల్స్ వార్ పార్టీ పట్ల ఆకర్షితుడై అజ్ఞాత వైపు అడుగులు వేసిన సుధాకర్ అంచెలంచెలుగా ఎదిగి మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్ లో శంకరన్న నేలకొరిగాడు. ఇదే ఎన్ కౌంటర్ లో భార్య సుమన అలియాస్ రజిత కూడా మృతి చెందినట్లు సమాచారం.. ఛత్తీస్ గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాలోని చొట్టెబెటియా పోలీస్ స్టేషన్ పరిధిలోని బినాగుండ-కోరగుట్ట అడవుల్లో మంగళవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మొత్తం 29 మంది నక్సల్స్ మృతి చెందగా, ముగ్గురు భద్రతా సిబ్బంది గాయపడిన విషయం తెలిసిందే.. కాగా ఈ ఎన్ కౌంటర్ లో శంకరన్న దంపతులు మృతి చెందారని తెలియడంతో చల్లగరిగ గ్రామం కన్నీటిసంద్రంగా మారింది. ఎవరిని కదిలించినా కన్నీళ్ల పర్యంతమవుతున్నారు... అయితే సుధాకర్ అలియాస్ శంకర్ ఎన్ కౌంటర్ లో మృతి చెందిన విషయాన్ని పోలీసులు ధృవీకరించకపోవడంతో కు టుంబ సభ్యులు, బంధుమిత్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆవేదన చెందారు. చివరికి సోషల్ మీడియాలో వచ్చే వార్తలను తెలుసుకొని మృతదేహాల కోసం బయల్దేరి వెళ్లారు...

**అడవి బాట పట్టి.. అంచెలంచెలుగా ఎదిగి..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ శంకర్ ఉద్యమ స్థానం ముగిసింది. చల్లగరిగకు చెందిన సుధాకర్ అడవిబాట పట్టి అంచెలంచెలుగా ఎదిగి, చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని చొట్టెబెటియా పోలీస్ స్టేషన్ పరిధిలోని కోరగుట్ట అడవుల్లో మృతి చెందాడు. సుధాకర్ చల్లగరిగ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 8వ తరగతి చదువుకున్నాడు. 1998 లోనే 8వ తరగతి చదువుతున్న సమయంలోనే అప్పటి పీపుల్స్ వార్ పార్టీ పట్ల ఆకర్షితుడై ఉద్యమ ఓనమాలు నేర్చుకున్నాడు. అప్పటి ఉద్యమ సిద్ధాంతాలకు ఆకర్షితుడై సానుభూతిపరుడిగా పనిచేశాడు. తన చిన్నమ్మ కుమారుడు కలికోట శంకర్ అప్పటికే పీపుల్స్ వార్ పార్టీలో పనిచేసి భూపాలపల్లి శివారు బొగ్గుల వాగు వద్ద జరిగిన ఎన్‌కౌంటర్ లో మృతిచెందగా, ఆ తరుణంలోనే మరింత చురుగ్గా పాల్గొన్న సుధాకర్ 1999లో 9వ తరగతి చదువుతూనే అజ్ఞాతంలోకి వెళ్లాడు. అప్పటి నుండి సుధాకర్ స్వగ్రామానికి తిరిగి రాలేదు. తొమ్మిదో తరగతిలో పదిహేనేళ్ల వయసులో పయనమైన సుధాకర్ అజ్ఞాత జీవితం నేటికీ సుమారు 25 ఏళ్లు. ఉద్యమంలో అనేక పోరాటాలు చేస్తూ ఉద్యమంలో చురుగ్గా పని చేస్తూ వివిధ హెూదాల్లో పనిచేశాడు.

సుధాకర్ ముందుగా నిజామాబాద్ జిల్లా బాన్సువాడ ఏరియా జిల్లా కమిటీ సభ్యుడిగా మురళి పేరుతో పని చేశాడు. అనంతరం పరిస్థితుల ప్రభావం కారణంగా చత్తీస్ గఢ్ రాష్ట్రంలోని ఉత్తర బస్తర్ ఏరియా జిల్లా

మిగతా 2లో..

## కమనీయం రమనీయం.. సీతారాముల కళ్యాణం

- అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం
- సందర్శకులతో కిక్కిరిసిన వల్మిడి దేవాలయం
- కళ్యాణానికి హాజరైన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు



**పాలకుర్తి, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ భారత దేశంలోని రెండు భద్రాద్రిగా పేరుపొందిన జనగామ జిల్లా, పాలకుర్తి మండలంలోని వల్మీడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో చిలుపూరు, మల్లూరు, వలిగొండ దేవాలయాల వేద పండితులు గోపికృష్ణచార్యులు, శశికాంత్ చార్యులు, కృష్ణమాచార్యులు సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణానికి ఆలయ ఈవో బాగం లక్ష్మి ప్రసన్న పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అంతకు ముందు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కళ్యాణానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీతో పాటు ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణ మహెూత్సవానికి భక్తులు అశేషంగా మిగతా 2లో..



## ట్రాఫిక్ పోలీసన్నా...నీకు సలాం

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** మండుటెండల్లో ట్రాఫిక్ పోలీసులకు కష్టాలు తప్పట్లేదు. ఒక దిక్కు ఎండ తీవ్రత రోజు రోజు కు పెరుగుతుంది.దీంతోపాటు రాష్ట్రానికి వడగాలుల ముప్పు ఉందని వాతావరణ శాఖ హెచ్చరించనప్పటికీ ట్రాఫిక్ పోలీసులకు జంక్షన్ లలో తిప్పలు తప్పట్లేదు . సిగ్నల్స్ దగ్గరలో వాహన దారులు ఒక నిమిషం ఆగడానికే నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి ట్రాఫిక్ పోలీసులు గంటల కొద్దీ మండుటెండల్లో నిలబడి ట్రాఫిక్ ని కంట్రోల్ చేస్తున్నారు.ఎండలో ట్రాఫిక్ పోలీసులు ఇబ్బందులు పడుతున్నప్పటికి వాళ్ల యొక్క బాధను ఎవరికి చెప్పుకోలేకపోతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి ట్రాఫిక్ పోలీసులకు సేఫ్టీ పర్పస్ లో అలోచించాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా ట్రాఫిక్ పోలీస్ నీకు సలాం అనాల్సిందే..

# శోభాయాత్రలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 17 (జనంసాక్షి) : భారతీయ జనతా పార్టీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ఉప్పరపల్లి, శివరాంపల్లిలో నిర్వహించిన శోభాయాత్రకు రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం యువకులంతా ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. మోడీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సమైక్యభావంతో కలిసి జీవిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. పదేళ్లుగా శోభాయాత్ర వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినందించారు. హిందూధర్మ పరిరక్షణకు సాంస్కృతిక వికాసానికి శోభాయాత్ర లాంటి కార్యక్రమాలు ఎంతో దహనం చేస్తాయని ఆయన చెప్పారు. శోభయాత్రలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలతోపాటు వేలాది మంది యువకులు తరలివచ్చి పాల్గొన్నారు. మహిళలు చిన్నారులు కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేరింతలు కొట్టారు.





## కమనీయం రమనీయం..
## సీతారాముల కళ్యాణం

తరలివచ్చారు, శ్రీరామ నామస్మరణతో దేవాలయం మార్మోగిపోయింది, మహోత్సవ కార్యక్రమాన్ని జనగామ డిసిపి సీతారామ్, వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య పర్యవేక్షించారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, శ్రావణ్, చెన్నకేశవులు, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్ లు భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాసూరి రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నీరటి చంద్రయ్య, జలగం కుమార్, ధారావత్ రాజేష్ నాయక్, లావుడియా భాస్కర్ నాయక్, ధరావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో పోలీసుల విస్తృత తనిఖీలు




పాలకుర్తి ఏప్రిల్ 17 (జనంసాక్షి) రానున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఎన్నికల కోడ్ నిర్వహణలో భాగంగా బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని కొడకండ్ల క్రాస్ రోడ్ వద్ద వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య ఆధ్వర్యంలో సీఐ మహేందర్ రెడ్డి, సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ సిబ్బంది తో కలిసి వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టారు, ఎస్సై యాకూబ్ హుస్సేన్, పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరగుట్ట అడవుల్లో అసువులు బాసిన 'సుధాకర్'

కార్యదర్శిగా పని చేస్తున్నట్లు సమాచారం. కాగా భూపాలపల్లిలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన 'శంకర్' పేరుతో ఏరియా జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న సుధాకర్ ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో నేలకొరిగాడు.

సిరిపెల్లి ఓదేలు, రాజపోచమ్మ దంపతులకు ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు సంతానం కాగా, సుధాకర్ తండ్రి ఓదేలు 15 ఏళ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. చిన్న కూతురు దేవేంద్ర కుటుంబ సమస్యలతో పదేళ్లక్రితం ఆత్మహత్య చేసుకుంది. పెద్ద కూతురు విజయ భూపాలపల్లి మండలం గుడాడ్ పల్లిలో తన కుటుంబంతో నివాసం ఉంటుంది. సుధాకర్ తల్లి రాజ పోచమ్మ కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేది. వృద్ధాప్యం మీదపడడంతో కూలి పనికి వెళ్లలేక ఇంటివద్దే ఉంటుంది. ఈ క్రమంలోనే సుధాకర్ ఎన్ కౌంటర్ లో మృతి చెందాడని తెలిసి కుటుంబసభ్యులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు.

### ఎన్‌కౌంటర్‌లో సుధాకర్ భార్య కూడా మృతి

కోరగుట్ట అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో సుధాకర్ భార్య కూడా మృతి చెందినట్లు తెలుస్తుంది. సుధాకర్ అజ్ఞాతం లోనే వివాహం చేసుకున్నాడు. కాగా భార్య సునిత మానాల ఎన్ కౌంటర్ లో మృతి చెందగా కొద్దిరోజుల అనంతరం ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మావోయిస్టు దళ సభ్యురాలు సర్వర్ సుమన అలియాస్ రజితను వివాహం చేసుకున్నాడు. అయితే ఎన్ కౌంటర్ లో సుధాకర్ తో పాటు భార్య మృతి చెందినట్లు సమాచారం.

### ఉద్యమంలో అసువులు బాసిన ఆరుగురు..

చిట్యాలమండలం చల్లగరిగ గ్రామం నుండి ఇప్పటివరకు ఆరుగురు ఉద్యమ బాట పట్టి అసువులు బాసారు. గ్రామానికి చెందిన పోశాల తిరుపతి అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో పని చేసి సుమారు 28 ఏళ్ల క్రితమే ఉద్యమంలో పనిచేసి ల్యాదెల్ల ఎన్ కౌంటర్ లో మృతి చెందాడు. గోల్కొండ రమేష్ అలియాస్ భాస్కర్ పోలీసుల నుండి తప్పించుకునేందుకు వెళ్తున్న క్రమంలో కృష్ణానదిలో పడి మృతి చెందాడు. ఆ తర్వాత కలికోట శంకర్ అలియాస్ మధు భూపాలపల్లి శివారులోని బొగ్గుల వాగు సమీపంలో జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెందాడు. గంగనవేన స్వామి రేగొండ మండలంలో జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెందాడు. ఆ తర్వాత రౌతు విజయేందర్ అలియాస్ శ్రీకాంత్ అలియాస్ శ్రీను మహారాష్ట్రలోని గరిచిరోలి జిల్లాలో సుమారు ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందాడు. ఆ తరువాత మావోయిస్టు పార్టీలో ఈ గ్రామం నుంచి ఏకైక వ్యక్తిగా ఉన్న సుధాకర్ అలియాస్ శంకర్ కూడా చత్తీస్గఢ్లో జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందాడు. భూస్వాములు, పెత్తందార్ల ఆగడాలతో విసుగు చెంది, తాడిత, పీడిత బడుగు బలహీనవర్గాల కోసం పోరాటానికై అజ్ఞాతం వైపు అడుగులు వేసి, తమదైన ముద్ర వేసుకుని మృతి చెందడం గ్రామంలో మరపురాని గుర్తులుగా మిగిలిపోయాయి. చివరగా సుధాకర్ మృతితో గ్రామంలో నక్సల్స్ రూపురేఖలు తెరమరుగైనట్లు అయింది.

### అందరితో కలిసిమెలిసి ఉండేవాడు : ఇంజపెల్లి విద్యాసాగర్, క్లాస్ మేట్..



చల్లగరిగకు చెందిన సిరిపెల్లి సుధాకర్ క్లాస్ రూమ్ లో అందరితో కలుపుగోలుగా ఉండేవాడు. సుధాకర్ నేను ఒకటి నుండి తొమ్మిదో తరగతి వరకు కలిసి చదువుకున్నాం. మేమిద్దరం మంచి స్నేహితులం చిన్నతనంలోనే అజ్ఞాతంలోకి వెళ్లిన సుధాకర్ ఇంటి వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఏది ఏమైనా మావోయిస్టు పార్టీలో కీలక వ్యక్తిగా ఎదిగిన సుధాకర్ చత్తీస్గడ్ ఎన్కౌంటర్లో మృతి చెందడం బాధించింది.

# చదువుకొని ఉన్నత మైన లక్ష్యాలను సాధించాలి

● ప్రముఖ స్పీకర్ వాడేకర్ లక్ష్మన్




భైంసా ఏప్రిల్ 17 (జనంసాక్షి) : నిర్మల్ జిల్లా,భైంసా పట్టణం లోని మహాత్మా జ్యోతిభ పులే రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో వ్యక్తిత్వ వికాసం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వాడేకర్ మాట్లాడుతూ చదివే సమయం లో కష్టం గా కాకుండా ఇష్టం గా చదవాలి అని అప్పుడే మనం అనుకున్న లక్ష్యాలను సాధిస్తము అని అందరూ కూడా సమయాన్ని వృధా కాకుండా ప్రతి క్షణం మనం అనుకున్న లక్ష్యాలను కోసం ఉపయోగించుకోవాలి అని మంచి అలవాట్లు ఏరాచుకోవాలి క్రమశిక్షణ తో మెలగాలి ప్రతి రోజు ధ్యానం వ్యాయామం యోగా తప్పకుండా చేయాలి అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటాం మన జ్ఞాపక శక్తి కూడా పెరుగుతుంది అని విద్యార్థులకు మోటివేట్ చెయ్యడం జరిగింది. అనంతరం తోట లక్ష్మన్ రచయిత సింగర్ మంచి ఆట పాటలతో అలరించారు.

## బాలాజీ హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

● అగ్నిమాపక కేంద్రాధికారి ఎండీ అబ్దుల్ రహీం



ములుగు బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి): ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం మల్లంపల్లిలోని బాలాజీ హాస్పిటల్‌లో అగ్నిమాపక సిబ్బంది హాస్పిటల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా అగ్ని ప్రమాదాన్ని నియంత్రించలో తెలిపి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తూ అగ్ని ప్రమాదాల నియంత్రణ కార్యక్రమాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి ఎండి అబ్దుల్ రహీం, టి.నగేష్ ఎల్ఎఫ్, పి.మధుసూదన్ డిఓపి, ఆర్.భార్గవ్ ఎఫ్ఎం, మహేందర్ ఎఫ్ఎం, ఆసుపత్రి డాక్టర్ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



ఏటూరునాగారం, ఏప్రిల్ 17(జనంసాక్షి) : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది. గ్రామంలోని భక్తులు పెద్దఎత్తున తలంబ్రాలు మేళ తాళాలతో తీసుకొచ్చారు. వేదమంత్రాల మధ్య మాంగళ్య ధారణ కార్యక్రమాన్ని 12 గంటల ఐదు నిమిషాలకు వేద పండితులు ముక్కామల వెంకట్ నారాయణ శర్మ, మణికంఠ శర్మ, నాగేశ్వరరావు శర్మ లు కళ్యాణం జరిపించారు. పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ నినాదంతో, రామ నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ దంపతులు వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆటపాటలతో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వాములు, రామాలయం కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

## పండగ వేల మజ్జిగ పంపిణీ



భైంసా ఏప్రిల్ 17 (జనం సాక్షి) : నిర్మల్ జిల్లా బైంసాలో శ్రీరాముని జన్మదినాన్ని పురస్కరించుకొని రామ విగ్రహ శోభాయాత్ర నిర్వహించగా...అధిక సంఖ్యలో హాజరైన భక్తులు,ప్రజలకు శ్రీ లక్ష్మీనరసింహ యోగా గ్రూప్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై పూజా కార్యక్రమం నిర్వహించి,మజ్జిగ పంపిణీ ప్రారంభించారు.

# వనం వీడి జనంలోకి రండి..

- కాలం చెల్లిన సిద్ధాంతాల కోసం ప్రాణాలు కోల్పోవద్దు..
- జనజీవన స్రవంతిలో కలవండి మీ కుటుంబ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి...
- లొంగిపోయిన మావోయిస్ట్సల ఉపాధి మా భాద్యత
- జిల్లా ఎస్పి డా.శబరిష్.పి



**ములుగు బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** ప్రభుత్వ నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేయుచున్న అజ్ఞాత మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోలీస్ ఎదట లొంగిపోవాలని ములుగు పోలీస్ వారి విజ్ఞప్తి.నిషేధిత సిపిఐ మావోయిస్టు సిద్ధాంతాలు కాలం చెల్లినవని వారి భావజాలం ప్రజల్లో ప్రాముఖ్యం కోల్పోయిందని మావోయిస్టు సిద్ధాంతాలను ప్రజలు నమ్మడం లేదు. కొంతమంది అగ్ర నాయకులు కాలం చెల్లిన సిద్ధాంతాలతో సామాన్య ప్రజల జీవితానికి విఘాతం కల్పిస్తూ ఇన్ఫార్మర్ నేపంతో అమాయకపు ఆదివాసులను చంపుతూ, మందు పాతరాలు పేల్చుతూ, తెలంగాణ, చతిస్గడ్ సరిహద్దుల్లో అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు.తుపాకీ గొట్టం ద్వారా రాజాధికారం సాదించవచ్చు అనే అపోహ వదిలి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసి వృద్ధాప్యంలో ఉన్న తమ తల్లిదండ్రులకు మరియు కుటుంబ సభ్యుల యొక్క బాధ్యత నేరవేర్చే వ్యక్తిగా ఉండాలని, ములుగు జిల్లా పోలీస్ వారు కోరుచున్నారు. ములుగు జిల్లా నుండి అజ్ఞాతంలో సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేయుచున్న నాయకులు, సభ్యులు ములుగు జిల్లా పోలీస్ ఎదుట లొంగిపోవాలి. లొంగిపోయిన వారికి వారి పేరు మీద ఉన్న నగదు రివార్డును మరియు జీవనోపాధి కోసం వారికి పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. సంప్రదించవలసిన నెంబర్లు ఎస్పి ములుగు 8712670100, ఓఎస్డి ములుగు 8712670101,ఏఎస్పి ఏటూరు నాగారం 8712670104,డిఎస్పి ములుగు 8712670103, ఎటువంటి భయాలకు లోను కావద్దు ధైర్యంగా లొంగిపోండి.. మీ సంరక్షణ సంక్షేమం మా బాధ్యత. మీ కుటుంబంతో హాయిగా జీవించండి.

## హున్యతండాలో ఘనంగా శ్రీ బుడియా బాపు భోగ్ బండారో





**డోర్నకల్, ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** శ్రీరామనవమి పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం హున్యతండా గ్రామంలో బుధవారం ఆలయ పూజారి భూక్యా బాలు బావోజి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ గుడియా బాబు భోగి బండారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి బాలు బావోజి మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాల నుండి బంజారా ఆరాధ్య దేవుళ్ళు బుడియా బాపు, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమం ప్రతి వేట శ్రీరామనవమి నాడు జాతర నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహనాలు తనిఖీలు



**మల్హార్, ఏప్రిల్ 17(జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ క్రాస్ వద్ద ఎస్ఐ నరేశ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.నాగులమ్మ మూలమలుపు వద్ద ద్విచక్ర, ఇతర వాహనాలు అపి డ్రైవింగ్ లైసెన్స్,ఇతర పత్రాలను పరిశీలించి వదిలేశారు.అనుమానితులను విచారించి వదిలేశారు.

# నేత్రపర్వం.. శ్రీరాముడు కళ్యాణం



**ఖానాపురం ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** లోక కళ్యాణర్థం శ్రీరామ వేడుకలు బుధవారం మండల వ్యాప్తంగా కన్నుల పండగ జరిగాయి సీతారాముల కళ్యాణం మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండపాలుశ్రీరామ నామంతో హరెత్తాయి. కళ్యాణ వేదికలపై సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహమూర్తుల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం ప్రధాన ఘట్టాలు జిలకర బెల్లం గాయత్రి ధారణ, అమ్మవారికి మాంగల్య ధారణ,ముత్యాల తలంబ్రాలతో కళ్యాణ తంతు వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- టేకుమట్లలో ఫ్లాగ్ మార్చ్ చేసిన పోలీసులు
- చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్




**టేకుమట్ల, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తన నియమాలు అమల్లో ఉన్నందున చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గు మల్లేష్ యాదవ్ హెచ్చరించారు. బుధవారం టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్ ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, సెంట్రల్ ఫోర్స్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్ స్థానిక పోలీస్ స్టేషన్ ప్రధాన రహదారి వెంట రామకృష్ణాపూర్ (టి) గ్రామ శివారు వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ దగ్గు మల్లేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ రారు అన్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా ప్రతి పౌరునికి ఓటు హక్కు అవకాశం రాజ్యాంగం కల్పించిందనిఆయన అన్నారు. శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగం చెప్పుకునే క్రమంలో సంఘవిద్రపు చర్యలు పాల్పడే వ్యక్తులను గుర్తించాలని, అట్టి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆయన సూచించారు. సామాన్య ప్రజలు ఏ పార్టీలో పనిచేసిన విద్వేషాలకు లోనవ్వకుండా ఉండాలని, ఎన్నికల సమయంలో పార్టీల పేరుతో అల్లర్లు సృష్టిస్తే చట్టం పరిధిలో శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యతిరేక సమాచారాన్ని, ఇతరులను ఇబ్బందికి గురి చేసే విధంగా ఎవరైనా సమాచారాన్ని పోస్ట్ చేస్తే అట్టి వ్యక్తులపై చట్టం పరిధిలోకఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, అపరిచిత వ్యక్తులకు సహకరించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని అట్టి విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎండి ఇంతియాజుద్దీన్, స్థానిక పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్, సెంట్రల్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాములోరి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**టేకుమట్ల, ఏప్రిల్ 17 (జనంసాక్షి) :** శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో,గర్మిలపల్లిలో శ్రీ రామాలయ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సలిగంటి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో దుబ్యాలలో రామాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రాఘవరెడ్డిపేట శ్రీ రామాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో రామాలయాలలో, ఆంజనేయస్వామి ఆలయాలలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన శ్రీరామ కళ్యాణ మహోత్సవానికి టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో బుధవారం పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని రామాలయాలు, భక్తాంజనేయ ఆలయాలు రామనామ స్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరంమండల అధ్యక్షులు సంగి రవి, ఎస్ ఆర్ ఎస్ పి ఉమ్మడి చిట్యాల మండలం మాజీ చైర్మన్ ఆకుల రవీందర్, దుబ్యాల ఎంపీటీసీ బిక్కినేని అనిత సంపత్ రావు,దుబ్యాల మాజీ సర్పంచ్ బిల్లాకంటి ఉమేందర్రావు, టేకుమట్ల మాజీ సర్పంచ్ పొలాల సరోత్తం రెడ్డి, టేకుమట్ల ఎంపీటీసీ ఆది సునీత రఘు, శ్రీ భక్తాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాసరి రాజయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎల బోయిన రాజేందర్, కొయ్యల చిరంజీవి, దాసరి కుమారస్వామి, రేణికుంట్ల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, రాఘవరెడ్డి పేట మాజీ సర్పంచ్ లు చదువు మధుర మహేందర్ రెడ్డి , శ్రీలత కుమారస్వామి, రాఘవపూర్ మాజీ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల్ రెడ్డి, రామకృష్ణాపూర్(వి) మాజీ సర్పంచ్ అడగాని లతా రామారావు, రాఘవ రెడ్డి పేట దేవాలయ కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**మహదేవపూర్ ఏప్రిల్ 17 (జనం సాక్షి) :** అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణ వేడుకలు మహదేపూర్ మండలంలో ఊరురా వైభవంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయ అనుబంధ రామాలయంతో పాటు మహదేవదేపూర్ రామాలయం మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం అన్నారం రామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. రాములోని పెళ్లికి హనుమాన్ దీక్ష స్వాముల తో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సీతారామ కళ్యాణం వేడుకలను కన్నుల పండుగగా తిలకించారు. అర్చకులు వేద పండితులు మంత్రోత్సవార్పణతో సీతారాముల కళ్యాణాని పూర్తి చేశారు. కళ్యాణ అనంతరం దాతలకు కళ్యాణదాతలకు అతిధులకు వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారు చేసే పత్రాలు తీర్థ ప్రసాదాలను అందజేయడం జరిగింది. అనంతరం దేవాలయాల వద్ద అన్నదనం కార్యక్రమం నిర్వహించారు. రామాలయంలో సీతారామ కళ్యాణం కి వచ్చిన భక్తులకు రవి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉచిత చలివేంద్రం మడక మధు ఉపాధ్యాయులు ఏర్పాటు చేసినారు.

## కనుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు



**నల్లబెల్లి ఏప్రిల్ 17(జనం సాక్షి):** మండలంలోని అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా జరిగాయి. మండల కేంద్రంలోని రామాలయంలో శ్రీరాముడు వేడుకలు ఘనంగా జరిగాయి. సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. నారక్కాపేట గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

## శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకోవాలి



**నల్లబెల్లి ఏప్రిల్ 17 (జనం సాక్షి):** విద్యార్థినీ విద్యార్థులు శ్రీరాముడిని ఆదర్శంగా తీసుకో వాలని శ్రీ ఆదర్శ వాణి విద్యాసంస్థల చైర్మన్ నాగన బోయిన రవి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రామాయణాన్ని కళ్లకు కట్టినట్టుగా వేషధారణతో ఆకట్టుకున్నారు. శ్రీరాముడిగా రాజు, సీతగా నందిత, లక్ష్మణుడిగా సాయి, హనుమంతుడిగా అభి, లవ కుశలు గా రితిక్, సాయివిమన్, రావణాసురుడిగా సూర్యతేజలు వేషధారణతో అలరించారు. అనంతరం పాఠశాల చైర్మన్ రవి మాట్లాడుతూ శ్రీరాముడు తండ్రి మాట జవదాటని మహనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముడి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బుచ్చన్న, ప్రిన్సిపాల్ శశిధర చారి, సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ రవి, ఏవో రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం




**మహదేవపూర్, ఏప్రిల్ 17 (జనం సాక్షి)** మండలంలోని సూరారం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవోపేతంగా జరిగింది. గ్రామంలోని శివకేశవ ఆల యంలో గ్రామస్తుల సహకారంతో హనుమాన్ భక్తులతో కళ్యాణం జరిగింది. గ్రామంలోని చల్ల శ్రీని వాస్ గురుస్వామి అమ్మవారికి తాళిబొట్టు సమర్పించగా, నలుమాసుల అంజలి నాగేందర్ దం పతులు తలంబ్రాలు తీసుకవచ్చారు. స్వామి వారి కళ్యాణాన్ని అర్చకులు పనకంటి దిలీప్ శర్మ మరియు ఆలయ అర్చకులు వంగల సత్యనారాయణ లు వేదోక్తంగా జరిపించారు. గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణంలో దారం చంద్రమౌళి, బండం రమేష్, చల్ల రాజిరెడ్డి, ఓడేటి రాజిరెడ్డి, నలుమాసుల శివ, నలుమాసుల నగేష్, అద్దరి శ్రీనివాస్, ఎనగంటి రాములు, సూరం తిరుపతి, చల్ల శ్రీనివాస్, చల్ల రవి, నాగుల రవి, మేకలబాపు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### కామోల్ గ్రామంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్



**భైంసా ఏప్రిల్ 17 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,భైంసా మండలంలోని కామోల్ గ్రామంలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి వేడుకల్లో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు. ఎమ్మెల్యే వెంట పలువురు బిజెపి నాయకులు ఉన్నారు

# వైభవోపేతం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

### రంగసాయిపేటలో కన్నుల పండుగగా శ్రీరామనవమి

### వేలాదిమందికి మహా అన్నదానం



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 17 (జనం సాక్షి)** కమనీయం రమణీయ మైన సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి..అన్నంత గొప్పగా వేలాదిమంది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వరంగల్ నగరంలోని రంగసాయిపేట శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగింది జిల్లాలోని అత్యంత గొప్పగా రంగసాయిపేటలో గత 100 సంవత్సరాలుగా కళ్యాణ మహోత్సవాలను నిర్వాహకులు వైభవంగా నిర్వహి స్తున్నారు. ఈ క్రమంలో బుధవారం వేద పండితులు వేలిదే ప్రదీప్ శర్మ, ప్రభాకర్ శర్మ, తిరుమల శ్రీధరాచార్యులు, నరసింహమూర్తి, భార్గవ శర్మ, మొదలైన వారి వేదమంత్రోచ్చారణల నడుమ శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది. భక్తులు గతం కంటే అధిక సంఖ్యలో రావడం కనిపించింది. కళ్యాణ మహోత్సవం అనంతరం వేలాది మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవానికి నగర మేయర్ గుండు సుధారాణి దంపతులు, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్ర ̗మంలో ఆలయ ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసి ంహ శాస్త్రి, ఖిలా వరంగల్ పిఏసిఎస్ చైర్మన్ కెడల జనార్ధన్, పద్మ, కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, ఉత్సవ కమిటీ బాధ్యులు వలుపదాసు కృష్ణ, బోలుగొడ్డు అనిల్, పాలకుర్తి సుమన్, శిరీష్, పాలకుర్తి రవళి, శంకేసి అనిల్, విలాసాగరం శ్రీనివాస్, సు జాత, ప్రశాంత్, వద్దిరాజు సోదరులు తదితరులు పాల్గొ న్నారు. అదే విధంగా శివనగర్ లోనే శ్రీ సీతారామచంద్ర స్వామి దేవా లయంలో శంభుని పేటలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో విశ్వనాథ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో అదే విధంగా కరీమాబాద్ బొమ్మల గుడిలో ఉరుసు తదితర ప్రాంతాల్లోని పలు దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు అలాగే ఖిలా వరంగల్ పెట్రోల్ బంకు వద్ద గల నూతనంగా నిర్మించిన దేవాలయంలో అలాగే కరీమాబాద్ శ్రీ రామ స్వామి దేవాలయంలో కూడా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

# పుట్ట గొడుగుల్లా ఇటుక బట్టీలు

### అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహణ

### ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

### గ్రామాలకు అతి సమీపంలోనే నిర్వహణ

### శ్వాసకోస ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

### ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

### కన్నెత్తి చూడని పలు శాఖల అధికారులు







**భైంసా,ఏప్రిల్ 17: (జనం సాక్షి) :**ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమ తులు లేకుండా ముదోల్ తాలూకాలోని ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. వ్యాపారులు అక్రమంగా లక్షల రూపాయలు గడిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా ఉండడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రధాన రహదారుల వెంటే నిర్వహణ ప్రధానంగా మండలంలో జాతీయ రహదారుల వెంబడి ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ఉండడంతో ఇటుకను కాల్చే సమయంలో రాత్రి వేళ్లలో ప్రయా ణించే వాహనదారులు పొగ కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా ఇటుక బట్టీలు నిర్వహించే యజమానులు మాకెవరు అడ్డుమొత్తం మేమే అన్నట్లుగా వ్యవహరించడం మరో విశేషం. గ్రామాలలో నివాసాల సమీపంలోనే ఇటుక బట్టీలు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పట్టించుకోని అధికారులుప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల బట్టీలు వెలుస్తున్నా, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ఎవరూ కూడా కనీసం కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నిత్యం అధికారులు ప్రజా ప్రతినిధులు తిరిగే ప్రధాన రోడ్ల వెంట నిబంధనలకు విరుద్ధంగా వెలిసినప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడం పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల నిత్యం కాలుష్యం ఇబ్బందు లు పడుతున్నామని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పలు శాఖలకు సంబంధించిన అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వైభవం గా సీతారాముల కళ్యాణము

**మల్హర్, ఏప్రిల్ 17(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని వెంకటేశ్వర దేవాలయం, ఏమ్మర్ కంపెనీ దేవాలయల లో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.గుడి ప్రధాన పూజారి ప్రలహద్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య జరిగిన వేడుకలను వేలాది మంది భక్తులు కనుల పండుగగా తిలకించారు. మహిళా మణుల కోలాటలా నృత్యం ప్రత్యేక ఆకర్షణగా భక్తులు తిలకించారు.బారి సంఖ్యలో హనుమాన్ మాల ధారణ స్వాములు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు.ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో



భక్తులు, గ్రామస్తులు, శివ పార్వతులు, తదితరులు, పాల్గొన్నారు.

# సజావుగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి



## వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ

## రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్ ప్రతి నిధి: ఏప్రిల్ (జనంసాక్షి)**ప్రశాంత వాతావర ణంలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని 15 -వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రాధిక గుప్తాలతో కలసి వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 15-వరంగల్ (ఎస్సి) పార్లమెంట్ నియోజక పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్ల లోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఏఈఆరో లు, జిల్లా నోడల్ అధికారులతో ఎలక్టోరల్ రోల్స్ - స్వీకరణ పరిష్కరణ, సువిధ దరఖాస్తుల పరిష్కరణ, వల్నరబిలిటీ మ్యాపింగ్, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి, పనితీరు, రోజువారీ నివేదికలు, వెబ్‌కాస్టింగ్ చేసే పోలింగ్ స్టేషన్ల వివరాలు, పోస్టల్ బ్యాలెట్ - ఫారం-12డి సేకరణ, ఎక్స్పెండిచర్ సెన్సిటివ్ పాకెట్స్ (%జుూజ%లు), పోలింగ్ స్టేషన్లో కనీస వసతుల కల్పన , పోలింగ్ స్టేషన్లో పోలింగ్ అధికారుల, సిబ్బంది పేర్ల వివరాల ప్రదర్శన, సహాయ వ్యయ అధికారులు నమోదు చేసిన రోజువారీ నివేదిక, స్వాధీనం చేసుకున్న నగదు, తిరిగి ఇచ్చేసిన వివరాలు, ఎన్నికల సామగ్రి స్వీకరణ రసీదుపై స్థితి తదితర అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం చేసే అభ్యర్థుల వాహనాల అనుమతులకు సువిధ ద్వారా రిటర్నింగ్ అధికారి పరిధిలో మంజూరు చేయాలని, సభలు, సమావేశాలకు సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు లేదా ఎన్నికల అధికారుల స్థాయిలో మంజూరు చేయాలన్నారు. ఎస్ ఎస్ టి లు గురువారం ఉదయం నుండి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్కు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్నికల అంశాలపై నియమించిన అధికారులు సకాలంలో నిర్ణీత నమూనాలు రోజువారి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. తీవ్ర వేసవి దృష్ట ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి సెంట్రల్ అధికారులను వేర్ రిజర్వ్ గా ఉంచుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస పోలిక సదుపాయాలు తక్షణమే పూర్తి కావాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అధికారులు సిబ్బంది బియల్ ఓల వివరాలు ప్రదర్శించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ 12 ఫారం స్వీకరణ ఎసెన్షియల్ సర్వీసెస్, 85 ఏళ్ల పైబడ్డ వృద్ధుల, దివ్యాంగుల హెూమోటింగ్ ఈ నెల 25 లోగా పూర్తి చేయాలన్నారు. గత ఎన్నికల ఆధారంగా ప్రతి స్టేషన్లో దివ్యాంగుల సౌకర్యార్థం అవసరమైన వీల్ చైర్ల తో పాటు వాలంటీర్స్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓలు శ్రీనివాస్, వై వి గణేష్, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, పరకాల వరంగల్ పశ్చిమ వరంగల్ తూర్పు వర్ధన్నపేట భూపాలపల్లి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డి ఎస్ వెంకన్న, రోహిత్ సింగ్ నారాయణ వెంకటేష్, సీదం దత్తు, మంగీలాల్, జిల్లా నోడలఅధికారులు రామిరెడ్డి, సంజీవరెడ్డి, పుష్పలత, సౌజన్యకలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, చంద్రశేఖర్, తహసిల్దార్లు, సంబంధిత ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

## భక్తులతో కిక్కిరిసిన వాల్మిడి దేవాలయం

## కళ్యాణానికి హాజరైన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పాలకుర్తి, ఏప్రిల్ 17 (జనంసాక్షి)** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ భారతదేశంలోని రెండు భద్రాద్రిగా పేరుపొందిన జనగామ జిల్లా, పాలకుర్తి మండలంలోని వల్మీడీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో చిలుపూరు, మల్లూరు, వలిగొండ దేవాలయాల వేద పండితులు గోపికృష్ణ చార్యులు, శశికాంత్ చార్యులు, కృష్ణమాచార్యులు సీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా కన్నుల పండుగగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణానికి ఆలయ ఈవో బాగం లక్ష్మి ప్రసన్న పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. అంతకు ముందు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పిటిసి పుష్కారి శ్రీనివాసరావు, ఎఫ్ఎస్సి ఎస్ బ్యాంక్ చర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, ఫోర, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, వీరమనేని యాకాంతరావు మాచర్ల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు, వాల్మీడీలో జరిగిన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవానికి బిజెపి జిల్లా నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, కర్ర శ్రీనివాస్ రెడ్డి, సంపత్,నాగేష్ తదితరులు పాల్గొన్నారు,

# నిర్మల్లో కన్నుల పండువగా రాములోరి శోభాయాత్ర



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్17,జనంసాక్షి,,** శ్రీరామ నవమి ని పురస్కరించుకుని బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో హిందూవాహిని ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక దేవరకోట దేవస్థానం నుండి భారీ శ్రీరాముని విగ్రహంతో వేలాది మంది కార్యకర్తలు, యువకులు ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర చేపట్టారు. శ్రీరాముని విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే యేలేటి మహేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రామరాజ్య స్థాపన కొరకు మరొక్కసారి మోడీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ హిందువులపై కపటబుద్ధి ప్రదర్శిస్తుందని,రాములోరి కళ్యాణాన్ని ప్రత్యేక ప్రసారం చేయకుండా అడ్డుకోవడం విడ్డురామని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా బిఅరెస్ కు పట్టిన గతే పడుతుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క వర్గానికి కొమ్ముకాస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం యువకులతో కలిసి నృత్యాలు చేస్తూ,శోభాయాత్ర లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో హిందువాహిని నాయకులు, బిజెపి నాయకులు, విశ్వహిందూ పరిషత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా సీతారాముల కళ్యాణోత్సవం

## వల్మిడిలో వైభవంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు



**పాలకుర్తి, ఏప్రిల్ 17 (జనం సాక్షి)** శ్రీరామనవమిని పురస్కరించుకొని పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని గుట్టపై ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ కల్యాణ మహెూత్సవానికి దేవాలయ ధర్మాదాయ శాఖ నుండి ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, స్వామి వారలకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. పలు రకాల పుష్పాలతో సీతమ్మను, శ్రీరామచంద్రుడిని అందంగా అలంకరించారు. కల్యాణ వేదికపై వేదపండితులు 12 గంటల సమయంలో సీతారాముల కల్యాణ మహెూత్సవాన్ని సంప్రదాయ రీతిలో వేదమంత్రో చ్ఛరణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సీతారాముల కల్యాణోత్సవాన్ని తిలకించారు. మంగళ వాయిద్యాలు, వేద పారాయణంతో ఉత్సవమూర్తుల ను కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. సీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నులార తిలకించారు.

# ఘనంగా రాములోరి కళ్యాణ వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 17(జనంసాక్షి)** మండలంలోని పలు దేవాలయాల్లో బుధవారం ఘనంగా రాములోరి కళ్యాణం నిర్వహించారు. ఆయా దేవాల యాలలో శ్రీరామ నవమి వేడుకలను పురస్కరించుకొని వేద మంత్రోత్సరణల మధ్య వేద పండితులు కన్నుల పండుగగా రాములోరి కల్యాణం జరిపించారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీత సమేతుడైన శ్రీరామ చంద్రుని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చి వేదమంత్రాల ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి గ్రామాలలో సీతారాముల విగ్రహాలను ఊరేగింపు చేశారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**మహదేవపూర్ ఏప్రిల్ 17( జనం సాక్షి )** శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా కాళేశ్వరం ముక్తేశ్వరస్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ రామాల యంలో రామాలయం అర్చకులు ఆరంద్ర రామాచార్యులు ఆధ్వర్య ంలో దేవస్థానం అర్చక స్వాములు వేద పండితులు కల్యాణ యాగ్ని కుల వారిచే సీతారాముల కల్యాణోత్సవం కనుల పండుగ జరిగింది. ముందుగా శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుండి వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ ఆలయ సూపర్డెంట్ బుర్రి శ్రీనివాస్ తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. కళ్యాణ అనంతరం దాతలకు కళ్యాణ దాతలకు అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాద్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం దేవస్థానం అన్నదాన సత్రంలో తారక్ నాథ్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవములో హనుమాన్ దీక్ష స్వాములు కాళేశ్వరం గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సైభవాని సేన్ పోలీస్ అందుబాటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కమనీయం సీతారాముల కళ్యాణం



**సిర్పూర్ టి ఏప్రిల్ 18 (జనం సాక్షి)**శ్రీరామ నవమిని పురస్కరి ంచకుని బుధవారం సిర్పూర్ టీ మండల కేంద్రంలోని రామాల యంలో, కళ్యాణ మండపంలో రా ముల వారి కల్యాణాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. వేద పండితులు శాస్త్రోయుక్తంగా రాములవారితో సీతమ్మ తల్లికి వివాహం జరిపించారు. ఈ కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీరామ నామ జపం మార్మోగింది. ఈ సందర్భంగా శ్రీరాముని వివాహ అనంతరం భక్తులందరికీ అన్నదానం, నిర్వహించారు.

# ' కళ్యాణం 'కమనీయం

## కన్నుల పండుగగా శ్రీరాముడి కళ్యాణం



**మంగపేట ఏప్రిల్ 17(జనంసాక్షి)** మండలంలోని పలు గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మండలంలోని కమలా పురం ,బోరు నర్సాపురం,చెరుపల్లి (కొత్తపేట),తిమ్మంపేట, రాజుపేట లోని వేణుగోపాల స్వామి ఆలయాల్లో స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించగా అన్ని గ్రామాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణానికి తిలకించారు.తదనంతరం స్వామివారి తీర్థప్రసాధాలను స్వీకరించారు.అలాగే ఆలయల ఉత్సవ కమిటీ ల ద్వారా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అనంతరం సాయంత్రంవెళ్లలో స్వామి వారిని గ్రామాల్లో వీధి వీధిల్లో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు.

## తాడిచర్ల వెంకటేశ్వర గుడికి వెండి ఆభరణాలు

### 2.5 లక్షల వెండి నగలు



**మల్హర్, ఫిబ్రవరి 17(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని వెంకటేశ్వర దేవాల యాము లోని వెంకటేశ్వరస్వామి కి అమ్మావర్లకు తాడిచర్ల గ్రామానికి చెందిన వొళ్ళలా నవ్య సత్యనారాయణ దంపతులు రూ 2.5 లక్షల తో వెండి అభరాణాలు చేపించి ఆలయ కమిటీ సమక్షంలో లక్ష్మివెంకటేశ్వర స్వామి కి నగలు సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.వారిని అ వెంకటేశ్వరస్వామి కృప కాటక్షం కల్గాలి అని ఆలయ పూజారి ప్రహ్లాద్ దీవించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సీత రాముల లోక కళ్యాణం

**ఏటూరు నాగారం ఏప్రిల్ 17(జనం సాక్షి).**లోక కళ్యాణార్థం పల్లె పల్లెన సీతారామ పెళ్లి వేడుకలు చూడముచ్చటగా రామన్నగూడెం గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిపారు.వేద మంత్రాల తో పచ్చటి పందిళ్ళతో మంగళ వాయిద్యాల నడుమ అమృత ఘడియాల్లో సీత రాముల కళ్యానం ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రాంగణం అంత శ్రీరామ నామ స్మరణతో మార్మోగింది.శ్రీరామ నవమి సందర్భంగా గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున చేరుకొని కల్యాణ వేడుకలను కన్నుల పండుగగా తిలకించారు.ఆలయ కమిటీ వారు చేసిన ఏర్పాట్లు కల్యాణ వేదిక అలంకరణ చూడము చ్చటగా ఉందని భక్తులు కొనియాడారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు,బెల్లం పానకం స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం సాయంత్రం సీతారాముల స్వామి ఊరేగింపు శోభ యాత్ర జరిపారు.ఈ కల్యాణ వేడుకలో పురోహితులు పుల్లయ్య చార్యులు,ఆరెంద సాయి, ఆలయ కమిటీ చైర్మన్ కారం పోశాలు, కమిటీ సభ్యులు బొల్లే ఆదినారాయణ, దొడ్డ కృష్ణ, ఎగ్గడి కోటయ్య, ఇట్టెం శంకర్, శివనేని బుచ్చయ్య, బండారి నరసింహులు, కోడి కృష్ణ, తాళ్లపెల్లి గోపి, అల్లి శ్రీనివాస్, చిట్టెం ఆదినారాయణ గ్రామ పెద్దలు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 17, (జనంసాక్షి) :**క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కోదండరామాలయం, శ్రీ విజయ గణపతి ఆలయం, క్యాతన్ పల్లి క్రాస్ రోడ్ హనుమాన్ మందిర్, శేషు పల్లి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సీతారాముల విగ్రహాలను మేళ తాళాల మధ్య ఊరేగింపుగా ఆలయాలకు తీసుకువచ్చారు. అనంతరం వేద పండితుల మంత్రోత్సాహాల మధ్య వైభవంగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి మందమర్రి జి ఎం మనోహర్ దంపతులు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి దంపతులు కళ్యాణంలో పాల్గొని ఉత్సవ మూర్తులను దర్శించుకున్నారు. మాజీ మంత్రి, బి.ఆర్.ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సీతారాములను దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో బెల్లం పానకం, కల్కి భగవాన్ కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. వివిధ పార్టీల నాయకులు, యూనియన్ నాయకులు, మున్సిపాలిటీ పాలకవర్గం పాల్గొన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పట్టణ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# ములుగు లో అంగరంగ వైభవం గా సీతారాముల కల్యాణం



**ములుగు బ్యూరో,ఏప్రిల్17(జనం సాక్షి):-** ములుగు జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానము (శ్రీ క్షేత్రము) లో 17 ఏప్రిల్ 2024, శ్రీ రామ నవమి రోజున అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా వేదపం డితులు పొడిశేటి శేషాచార్యుల చేతుల మీదుగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం సీతారాముల కళ్యాణం లోక కళ్యాణం కోసం,ప్రజలంతా సుఖ-సంతోషములతో ఉండాలని నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.500 సంవత్స రాల తర్వాత అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం జరిగిన అనంతరం నిర్వహించే ఈ శ్రీరామనవమి ఎంతో ప్రత్యేకమైనదని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్,డా.సుతారి సతీష్,కొత్తపల్లి బాబురావు, తోట తిరుపతి,సలుపాల శ్రీను, కాపిడి సంపత్,కటుకు రాంచందర్ రావు,బోల్ల అనిల్ కుమార్,బైకాని సాగర్,బైకాని రాజు,ఓదెల రమేష్, గుండేవెన రమేష్,గుర్రం సాయి, గై గోపి, ఇమ్మడి రమేశ్,శీలం రాము,ఒజ్జల లింగన్న,శంకేశి జగదీష్,నూనె బిక్షపతి,శీలం వేణు, కొత్తకొండ రమేష్,భూషవెన రమేశ్, గై మల్లయ్య,జెళ్ళ కొమురయ్య,పోషమ్మల కుమార్,తదితరులు పాల్గొన్నారు.పట్టణ కేంద్రంలోని ప్రజలు సుమారు 1500 మంది సీతారాముల కళ్యాణాన్ని తిలకిం చారు.ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు.శ్రీరామ నవమిని పురస్కరించుకొని పరిధిలోని నల్లగుంట,ఎల్లారెడ్డి పల్లి, లక్మీదేవి పేట,పాలంపేట, వెంకటాపూర్ గ్రామాల్లోని దేవాలయాల్లో సీతారా ముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను కల్యాణ వేదికపై ఆశీస్సులు గావించి,మంగళ వాయిద్యాలు,వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణం ఘనంగా నిర్వహించారు. నల్లగుంట, ఎల్ల రెడ్డి పల్లె,పాలంపేట, లక్మీదేవి పేట,వెంకటాపూర్పరిధిలోని లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అంతకు ముందు అలయంలో ద్వారతోరణ కుంభారాధన, మూలమంత్ర హవనములు, పూర్ణాహుతి,తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రామ నవమి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేదమంత్రోచ్చరణలు,భక్తుల మద్య కన్నుల పండుగ సీతారాముల కల్యాణోత్సవ కార్యక్రమాలు జరిగాయి.

# ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు



**పెంచికల్ పేట్,ఏప్రిల్ 17(జనం సాక్షి)**శ్రీరామ నవమిని పురస్కరి ంచుకొనిబుధవారం మండల పరిధిలోనిచెడ్వాయి ,సంజీ వనగర్ , లోడపల్లి ,కొండపల్లి గ్రామాల్లోని దేవాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను కల్యాణ వేదికపై ఆశీసులు గావించి, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణం ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అంతకు ముందు అలయంలో ద్వారతోరణ కుంభారాధన, మూల మంత్ర హవన ములు, పూర్ణాహుతి, తదితర కార్యక్రమాలు నిర్వహి ంచారు.రామ నవమి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. వేదమంత్రో చ్చరణలు, భక్తుల మద్య కన్నుల పండుగ సీతారాముల కల్యాణో త్సవ కార్యక్రమాలు జరిగాయి.అనంతరం అన్న దాన కార్యక్రమన్ని నిర్వహించారు.

# వైభవంగా రాములోరి కళ్యాణం



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 17(జనం సాక్షి ):**-వెంకటాపురం మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలను భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు.ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని పట్టణాలలో గ్రామాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండుగగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆలయాలను విద్యుత్కాంతులతో ముస్తాబు చేసిన కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. వెంకటాపురం మండలంలో వివిధ ప్రాంతాలైన బర్ల గూడెం,బేస్తగ ూడెం,అప్ప లవారివీధి,బర్లగ ూడెం,విరభద్రవరం, పాత్రపురం,గొల్లగూడెం,తదితర ప్రాంతాల్లో రాములోరి కల్యాణాన్ని ఎంతో అంగరంగ వైభవంగా జరిపారు.గ్రామాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని రాములోరి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తండోపతండాలుగా తరలివచ్చారు. అనంతరం నిర్వహించి న అన్నదానంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో పట్టణం, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది.

# ఆలుబాకలో పోలీస్ కావత్




**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 17(జనం సాక్షి ):-** మండల కేంద్రం లోని ఆలుబాక గ్రామంలో ఏ ఎస్పీ మహేష్ బి గితే ఐ పి ఎస్ ఆధ్వం ్యంలో పోలీస్ కావత్ నిర్వహించారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఆలు బాక గ్రామ ప్రజలకు మీయొక్క అమూల్య మైన ఓటు వినియోగించు కోవాలని, ఎలాంటి సంఘవిద్రోహ శక్తుల నుండి భయభ్రాంతులకు లోనవ్వకుండా ప్రజలు తమ అమూల్య మైన ఓటు వినియోగించు కోవాలని తెలిపారు. ప్రజలు అపరిచిత వ్యక్తులకు సహకరించరాదని అవగాహన కల్పించ ుటకు గాను ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆలుబాక గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆలుబాక గ్రామ ప్రజలు తమ ఓటును ఎలాంటి మద్యానిగాను, డబ్బులకు గాను అమ్ము కోవడం చేయరాదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏటూ రునాగారం ఏ ఎస్పీ మహేష్ బి గితే ఐపి ఎస్, వెంకటాపురం సి ఐ బండారు కుమార్, ఎస్ ఐ కె తిరుపతిరావు, వెంకటాపురం ఎస్సై అశోక్,అసిస్టెంట్ కామాండెంట్ బల్విం దర్ సింగ్, ఇన్స్పెక్టర్ ఓ భయ్య, సివిల్ పోర్స్, సీఆర్పీ ఎఫ్ జవాన్ లు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై వివాహిత మృతి



**కాపిపేట, ఏప్రిల్ 17, (జనంసాక్షి)** :పండగ పూట ఆ కుటుంబంలో విద్యుత్ షాక్ విషాదం నింపింది. సంతోషంగా కుటుంబంతో పండుగ జరుపుకుందాం అనే తరుణంలో ఆమె మృతి ఆ కుటుంబంలో తీరని దుఃఖాన్ని నింపింది కాసిపేట మండలంలోని కోమటి చేను గ్రామానికి చెందిన బెడ్డల మౌనిక (28 ) ఉదయాన్నే ఇంట్లోని బట్టలను ఉతికేందుకు సిద్ధం అవ్వగా ఇంటి పైనున్న ట్యాంకు నుంచి నీరు రాకపోవడంతో సరి చేసేందుకు ఇంటి పైకి ఎక్కగా అప్పటికే ఇంటికి వచ్చే విద్యుత్ లైన్ తీగ తెగి రేకులకు విద్యుత్ సరఫరా కావడంతో పైకెక్కిన ఆమెకు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అక్కడ కుప్పకూలి పడిపోయింది. ఎవరు గమనించకపోవడంతో అక్కడకక్కడే మృతి చెందింది. ఎంతసేపైనా పైకి వెళ్ళిన అమ్మ కిందికి రాకపోవడంతో కుమారుడు పక్కనున్న ఇంటి పైకెక్కి చూడగా రేకుల మీద పడిపోయి కనిపించింది. వెంటనే పక్కింటి పెదనాన్నకు సమాచారం ఇవ్వగా పైనుంచి కిందికి దించేసరికి అప్పటికే మృతి చెందింది. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



బజార్ హత్నూర్ ( జనం సాక్షి ) : మండలంలో శ్రీరామనవమి వేడుకలను హనుమాన్ స్వాములు, రాము భక్తులు, పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో హనుమాన్ ఆలయం నుండి మహా దేవుడి మందిరం వరకు సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా డప్పు మేళాల మధ్య శోభయాత్ర చేశారు. శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా మాచపత్రి సూర్య ప్రకాష్ పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవం రోజు శ్రీ రామ నవమి కూడ జరుపుకోవడం ఆనందదాయకం అని శ్రీ రాముని యొక్క జ్ఞానం,మనం కూడా తెలుసుకొని మనిషి అనే వాడు శ్రీ రాముని లాగా జీవించాలని, ఎప్పుడు సత్యమే మాట్లాడాలి. రాజ్యభిషేకం జరిగే సమయం లోను, వనవాసం వెళ్లే సమయం లోను రెండు సందర్భాల్లో కూడా అంతే సంతోషంగా స్వీకరించాడు,ఈ కార్యక్రమంలో పోశోజి రాజన్న జాంసింగ్ నదుకుమార్ పురుషోత్తం, శిశు మందిర్ ప్రధానోపాధ్యాయులు వోర్సి వెంకటరమణ, గ్రామ పెద్దలు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



**పెద్దవంగర ఏప్రిల్ 17(జనం సాక్షి )** మండల వ్యాప్తంగా బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని మండల ంలోని ఆయా గ్రామాలలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గోవింద స్వామి ఆలయంతో పాటు చిట్యాల గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో, ఉప్పరగూడెం గ్రామంలోని రామాలయంలో, గంటలకు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ప్రజలు సాంప్రదాయ దుస్తులు ధరించి తన భక్తిని చాటుకున్నారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. సీతారాముల అర్చకుడు పెద్దన్న శర్మ వివరిస్తూ భక్తులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో అ నపురం కిషోర్, వినోద్, రాయరపు స్వామి రాయారపు రాజు, కందుల బుచ్చన్న, నిమ్మల నివాస్, వెంకన్న, బోనం యాకన్న, దికొండ సోమన్న,కుమారస్వామి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణం వేడుకల్లో పాల్గొన్న మంత్రి పోన్నం



**భీమదేవరపల్లిబీఏప్రిల్17(జనం సాక్షి)** మండలంలోని ముల్క నూర్ కొత్తపల్లి రామాలయాల్లో జరుగుతున్న శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని మంత్రి పొన్నం సీతారాముల కళ్యాణం లో స్వామి వారి ఆశీర్వాదం తీసుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పోన్నం.అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు శ్రీరాముడు రామ అని శబ్దాన్ని నోరారా పలికితే చాలు సకల పాపాలు తొలగు తాయని పురాణ ప్రసిద్ధి ఈనాటి శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో సీతారాముల కళ్యాణం శుభ యాత్ర నిర్వహించారు. కొప్పూరు పలు గ్రామాల్లోని రామాలయాలల్లో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలోని శ్రీ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండుగా గా కొనసాగాయి.

# పాలకుర్తిలో పోలీసుల విస్తృత తనిఖీలు




**పాలకుర్తి ఏప్రిల్ 17 (జనంసాక్షి)** రానున్న పార్లమె ంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఎన్నికల కోడ్ నిర్వహణలో భాగంగా బుధ వారం పాలకుర్తి మండల కేంద్రంలోని కొడకండ్ల క్రాస్ రోడ్ వద్ద వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య ఆధ్వర్యంలో సీఐ మహేందర్ రెడ్డి, సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ సిబ్బంది తో కలిసి వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టారు, ఈ సందర్భంగా ఏసీపి నరసయ్య మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నిబంధనల ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అన్నారు, ఈ తనిఖీల్లో ఆయన వెంట సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై యాకూబ్ హుస్సేన్, పోలీస్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు,